నిరంతర సమగ్ర మూల్యాంకనం

Block–I (Dec-2016)
Second Language – Telugu
(PART – A&B)

X Class (FTB) Time: 3:15 Hrs

PART – A

[Marks: 60] [Time: 2:30 H]

1) మొదటి 15 నిమిషాలు ప్రశ్నాపత్రం చదివి, అర్థం చేసుకోండి.
2) పార్టు 'ఎ' కు సంబంధించిన సమాధానాలను ప్రత్యేక సమాధాన పత్రంలో రాయండి. జవాబులు రాయటానికి 2:30 గll సమయం ఉపయోగించండి.
3) పార్టు 'బి' లో సమాధానాలు ఆయా ప్రశ్నల దగ్గర కేటాయించిన స్థలంలోనే రాయాలి. సమయం 30 నిll దీన్ని పార్టు 'ఎ' సమాధాన పత్రానికి జతచేయాలి.

I అవగాహన – ప్రతిస్పందన (20 మార్కులు) 5x1=5 మా

1. క్రింది గద్యాన్ని చదివి, ప్రశ్నలకు జవబులురాయండి.

ఒక విలేఖరి జయశంకర్ ఇంటర్వ్యూ కోసం వెళ్ళగా ఆయన ఉండే అపార్టుమెంటు మీది నుండి ఉస్మానియా యూనివర్సిటీ గొప్పగా కనిపించింది, అదేమాట జయశంకర్ తో అంటే "ఉస్మానియాను తలచుకుంటే తెలంగాణ వాడినైందుకు గర్వంతో ఛాతి ఉబ్బుతుంది. ఎన్నెన్ని పోరాటాలకు, ఆరాటాలకు అది వేదికైంది? అందరికీ ఉస్మానియా వర్సిటీ అంటే చెట్లు కనిపిస్తాయి. కానీ మొన్నటికి మొన్న తెలంగాణ కోసం అమరులైన అనేకులు విద్యార్థులు ఆ చెట్ల సాక్షిగా నాకు కళ్ళముందే కదులుతు కనిపిస్తారు. దుఃఖమొస్తది ..... అయితే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచే అదృష్టం ఎంతమందికి దక్కుతుంది. వాళ్లకు మరణం లేదు ..... అదే ఉస్మానియాలో 2009, డిసెంబర్9 ప్రకటన తర్వాత పిల్లలు జరుపుకున్న సంబరం నా జీవితంలో మర్చిపోలేని గొప్ప జ్ఞాపకం" .... అన్నాడట.

ప్రశ్నలు:-

అ) జయశంకర్ కు ఏది గొప్పగా కనిపించింది?

ఆ) ఉస్మానియా యూనివర్సిటీ వేటికి వేదిక అయింది?

ఇ) విద్యార్థులు దేనికోసం అమరులైనారు?

ఈ) ఎవరికి మరణం లేదు?

ఉ) ఉస్మానియాలో విద్యార్థుల సంబరం ఎప్పుడు జరిగింది?

2. క్రింది పద్యం చదివి, ఖాళీలు పూరించండి. 5x2=10 మా

గురువు లేక విద్య గురుతుగా దొరకదు
నృపతి లేక భూమి నియతిగాదు
గురువు విద్యలేక గొప్ప పండితుడౌనె
విశ్వదాభిరామ వినురవేమ!

అ) విద్య క్షుణ్ణంగా రావాలంటే _____________ ఉండాలి.

ఆ) 'నృపతి లేని రాజ్యంలో క్రమశిక్షణ ఉండదు' అనే అర్థం ఇచ్చేపాదం ___________

ఇ) ఈ పద్యానికి మకుటం ____________

ఈ) నృపతి అనగా _____________

ఉ) గొప్ప పండితుడు కావాలంటే ____________ ఉండాలి.

3. క్రింది వాటిలో ఏదైనా ఒక పద్యాన్ని పూరించండి. 1x5=5 మా

మా తెలంగాణ మందు గల మానవు .................. విలసిల్లగావలెన్

(లేదా)

తలనుండు విషము ......................... సుమతీ!

II స్వీయరచన [32 మార్కులు] 4x4=16 మా

అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.

4) దాత యొక్క స్వభావము ఎలా ఉంటుంది?

5) వేమన గురించి రాయండి.

6) ఓసెఫ్ మాటలను కన్నన్ అర్థం చేసుకునేది. ఎలా చెప్పగలవు?

7) తెలంగాణలో చదువులు ఎలా ఉండాలని కవి ఆకాంక్ష?

ఆ) కింది ప్రశ్నలకు పది వాక్యాలలో జవాబులు రాయండి. 2x8=16 మా

8) తెలంగాణ పట్ల కవి ఆకాంక్ష ఏమిటి?

[ లేదా ]

శతక సుధ అనే పాఠం ద్వారా మీరేం గ్రహించారు?

9) మూగ జీవులకూ మనసుంటుంది. మీ పాఠం ద్వారా వివరించడి.

[ లేదా ]

ఓసెఫ్ కన్నన్ ను ఎలా చూసుకునేవాడు?

III సృజనాత్మకత [8 మార్కులు] 1x8=8 మా

అ) ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు రాయండి.

10) మీ బడిలో నిర్వహిస్తున్న 'పద్య పఠన పోటీ' గురించి ఆహ్వాన పత్రం తయారు చేయండి.

11) మూగ జీవుల పట్ల ప్రేమగా ఉండాలంటూ నినాదాలు తయారు చేయండి.

12) తెలంగాణ లో జరుగుతున్న హరితహారం గురించి తెలుపుచూ పోస్టర్ తయారు చేయండి.

PART – B

[Marks: 20] [Time:30Min]

I పదజాలం:- [10 మార్కులు]

అ. సరియైన సమాధానమును సూచించు అక్షరాన్ని బ్రాకెట్లలో రాయండి.

1. ఫణి విషపు జంతువు: గీత గీసిన పదానికి పర్యాయ పదాలు.

   A) తేలు, చేప B) పాము, ఎలుక C) పాము, సర్పం D) సర్పం, జెర్రి [ ]

2. 'నవ' అనే పదానికి నానార్థాలు రాయండి.

   A) తీరం, న్యాయం B) పుణ్యం, న్యాయం C) తొమ్మిది, కొత్త D) పాత, పది [ ]

3. 'రణం' అనే పదానికి అర్థం.

   A) గజం B) రుణం C) యుద్ధం D) సిద్ధం [ ]

4. తనూభవుడు. వ్యుత్పత్తి అర్థం

   A) తలను పుట్టినవాడు B) నీటి నుండి పుటినవాడు

   C) ధరణి దరించువాడు D) తనువు నుండి పుట్టినవాడు (కొడుకు) [ ]

5. గత్యంతరం అనే పదానికి అర్థం

   A) పై దారి B) క్రింది దారి C) మరోదారి D) రహదారి [ ]

6. అరిష్టం అనే పదానికి అర్థం.

   A) మేలు B) హితం C) కీడు D) అదృష్టం [ ]

7. తెరువరి, పాంథుడు అనే అర్థం వచ్చే పదం

   A) వారసుడు B) బాటసారి C) కడసారి D) సూర్యుడు [ ]

8. వాంఛితం అనే పదానికి అర్థం

   A) చింత B) వాహనం C) గతం D) కోరిక [ ]

ఆ. క్రింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.

9. రికాణా :-

10. ఏలు :-

II) వ్యాకరణాంశాలు: [10 మార్కులు]

అ) కింది వాటికి అడిగిన విధంగా జవాబులు రాయండి.

11. ద్వంద్వ సమాసమునకు ఉదాహరణ.

A) మంచిరోజులు B) మూడురోజులు C) రాత్రింబవళ్ళు D) మూడురాత్రులు [ ]

12. 'మానవులెల్లరు' పదాన్ని విడదీసి రాయండి.

A) మానవ + ఎల్లరు B) మానవు + లెల్లరు

C) మానవులు + ఎల్లరు D) మానవులు + లేరు [ ]

13. ఆకలి దప్పులు విగ్రహవాక్యం.

A) ఆకలి దప్పిక B) ఆకలులు దప్పిక C) ఆకలి లేక దప్పిక D) ఆకలి మరియు దప్పిక [ ]

14. చీమ ఆకుపై ఎక్కి ఒడ్డుకు చేరింది. కర్తను గుర్తించండి.

A) ఆకు B) ఎక్కి C) చీమ D) ఒడ్డుకు [ ]

15. విశ్వదాభిరామ- విడదీయండి.

A) విశ్వ+దాభిరామ B) విశ్వద+అభిరామ C) విశ్వ+అభిరామ D) విశ్వదె+రామ [ ]

16. పర + ఉపకారం [కలిపి రాయండి]

A) పరుపకారం B) పరోకారం C) పరోపకారం D) పరకారం [ ]

17. ఆరు సంఖ్యగల రుచులు. సమాస పదం

A) ఆరు గల రుచులు B) ఆరే రుచులు C) ఆరైన రుచులు D) ఆరు రుచులు [ ]

18. చీమ నీటిలో పడింది. క్రియా పదం ఏది.

A) నీటి B) చీమ C) లో D) పడింది [ ]

19. ఏడు వారాలు [ఏ సమాసం]

A) షష్ఠీ సమాసం B) ద్విగు సమాసం C) ద్వంద్వ సమాసం D) రూపక సమాస [ ]

20. వేరు + ఒకడు [కలిపి రాయండి]

A) వేరు ఒకడు B) వేరకడు C) వేరొకడు D) వేరేకడు [ ]